www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -202 శనివారం 25 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# విషాద అగ్ని ప్రళయం







## రాష్ట్రపతి, ప్రధాని.. తీవ్ర దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకి 2 లక్షల సాయం

### క్షతగాత్రులకు50 వేల తక్షణ సాయం

కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం తనను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్రపతి అన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నాను.. గాయపడిన వారు త్వరగా కోలుకోవా లని ఆ దేవుడిని ఆకాంక్షించారు

.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటిం చారు. క్షతగాత్రులకు ?50 వేల తక్షణ సాయం అందజేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

## 19 నిండు ప్రాణాలు బుగ్గి

- మంటల్లో కాలి బూడిదయిన బస్సు
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికిబయటపడ్డ 22మంది
- పలువురికి గాయాలు..ఆస్పత్రిలో చికిత్స
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు
- క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ
- మృతుల కుటుంబాలకు 5లక్షలు..
- క్షతగాత్రులు 2లక్షల పరిహారం
- డిఎన్ఎ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత
- డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత

### కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం




**కర్నూలు,:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**

మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది.

2లో.

## నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ది చెప్పాలి

### బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు



# మున్సిపాలిటీలకు నజరానా

### కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు, అదనంగా గ్రామ పంచాయతీలు

### విలీనమైన మున్సిపాలిటీలకు రూ. 20 కోట్లు, పాత మున్సిపాలిటీలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు

హైదరాబాద్ : **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు మంజూ రు చేసింది. రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీ ల్లో రూ.2,780 కోట్లు మంజూరు చేస్తూ ఉ త్తర్వులు జారీ చేసింది. తెలంగాణ కోర్ అ ర్బన్ సిటీని మినహాయించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ ఈ నిధులు మం జూరు చే సింది. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027' లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రా ష్ట్రమంతటా ఉన్న పట్టణాలను గ్రోత్ హబ్ గా



తీర్చిదిద్దాలని సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. పట్టణాల్లో పె రుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారుల ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటి కే ఉ న్న మున్సిపాలిటీల విస్తరణతో పాటు కొత్త గా ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెరుగైన పౌర సదుపాయాలతో పాటు పెరుగుతున్న డి మాండ్‌ను అందుకునేలా అభివృద్ధి పను లు చేపట్టాలని లక్ష్యంగా ఎంచుకున్నారు. అందులో భాగంగా మున్సిపల్ శాఖ ఇచ్చిన ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని 138 ము న్సిపాలిటీల్లో రూ. 2,780 కోట్ల ఖర్చుతో 2,432 పనులు చేపట్టేందుకు సిఎం ఆమో దం తెలిపారు. మిగతాది 2లో...

# జూబ్లీహిల్స్ బరిలో 58మంది

### తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి

### నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు

హైదరాబాద్ **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**

:జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. మిగతాది 2లో...



# పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం

### మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో భేటీ

### దాదాపు రెండు గంటల పాటు సమావేశమైన పవన్, రంగనాథ్

### మర్యాదపూర్వక భేటీ అని పవన్ కల్యాణ్ కార్యాలయం ప్రకటన

**:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ సమావేశమయ్యారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణకు హైడ్రా కృషి చేస్తోన్న విషయం తెలిసిందే. హైడ్రా హైదరాబాద్ నగరంలో కోట్లాది రూపాయల విలువ చేసే భూములను పరిరక్షించింది. మిగతా 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విషాద అగ్ని ప్రళయం




**కర్నూలు,: :అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**

మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు

బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## మొత్తం కుటుంబం సజీవదహనం



నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపాలెంకు చెందిన గోళ్ల రమేష్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు సహా సజీవ దహనమయ్యారు. ఉపాధి నిమిత్తం బెంగళూరులో స్థిరపడిన రమేష్ కుటుంబం, హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం బలి తీసుకుంది. కుటుంబం మొత్తం మృత్యువాత పడటంతో వారి స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## స్థానికులు మానవత్వం

ఈ ప్రమాదంలో కొందరు స్థానికులు మానవత్వం చాటుకున్నారు. హిందూపుర్‌కు చెందిన నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆరుగురు క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా, పుట్టపర్తి నుంచి వస్తున్న హైమరెడ్డి అనే మహిళ బస్సులో మంటలు రావడాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.





## క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ

బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్

ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హారీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.





## బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

**ఏపీ, కర్ణాటక మంత్రులతో త్వరలో సమావేశం**

**బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

కర్నూలు వద్ద జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ దుర్ఘటనలో మరణించిన తెలంగాణ వాసుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలూ తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో త్వరలోనే ఒక సమావేశం నిర్వహించనున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలు, వేగ నియంత్రణపై కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. బస్సుల ఓవర్ స్పీడ్‌ను అరికట్టేందుకు ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య నెలకొన్న అనారోగ్యకరమైన పోటీ కూడా ప్రమాదాలకు ఒక కారణంగా నిలుస్తోందని, దానిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

# మున్సిపాలిటీలకు నజరానా

(మొదటి పేజీ తరువాయి)

ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతో పాటు అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడిఎఫ్) పథకాల నుంచి ఈ నిధులను మంజూరు చేసింది. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు, అదనంగా గ్రామ పంచాయతీలు విలీనమైన మున్సిపాలిటీలకు రూ. 20 కోట్లు, పాత మున్సిపాలిటీలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్లకు రూ. 30 కోట్లు మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో ఈ నిధులను ఖర్చు చేయాలని మున్సిపల్ శాఖ మార్గదర్శకాలను రూపొందించింది. మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల అభివృద్ధి, అంతర్గత రహదారుల నిర్మాణం, వర్షపు నీరు, మురుగు నీటికి డ్రైన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, చెర్వులు, కుంటల్లో కాలుష్య నివారణ, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, కల్వర్టుల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణ పనులకు ఈ నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అన్ని మున్సిపాలిటీల్లో సంబంధిత విభాగాలు వెంటనే టెండర్లు పిలిచి ఈ పనులు ప్రారంభించాలని సిఎం సూచించడంతో పాటు 2026 మార్చి నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని గడువుగా ముఖ్యమంత్రి నిర్ణయించారు.

## పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో వీరి మధ్య రెండు గంటల పాటు సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా పనితీరు తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగిందని పవన్ కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా

## బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు

హైదరాబాద్,: **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**

:సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 25 అక్టోబర్ 2025

# బీసీల మహాధర్నా సక్సెస్




ప్రజావినికిడి, (ముషీరాబాద్):
తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రముఖ బిసి ఉద్యమ నేతలు శు క్రవారం ప్రకటించారు. బీసీల
42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు ప్రకటించారు. శుక్రవారం నాడు 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు.
ఈ ధర్నాలో జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాజీఐఎఎస్
అధికారి టి చిరంజీవులు,బీసిపిఎఫ్ అధ్యక్షులు బాలగోని బాలరాజు గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విషారదన్ మహారాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహించారు సభకు మాజీ ఐఎఎస్ చిరంజీవులు అధ్యక్షత వహించగా తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు వి హనుమంతరావు బుర్ర నర్సయ్య,మధుయాష్కి గౌడ్, మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,బిపి మండల్ మనవడు సూరజ్ మండల్ మరో జాతీయ నేత హరిచంద్ర మండల్ మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచందర్రావు తదితరులు పాల్గొని బిసి మహా ధర్నాను సక్సెస్ చేశార.
తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాజకీయాలలో బడుగులు ప్రవేశించకుండా ప్రజలకు రాజకీయాలను అత్యంత ఖరీదైన ప్రక్రియలుగా మార్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని సంపాదన కేంద్రకృతం చేసుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో చిత్తశుద్ధితోటి వ్యవహరించడం లేదని జస్టిస్ ఈశ్వరయ్య ఆరోపించారు మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని బడ్జెట్లో బీసీల వాటా ఇచ్చేందుకు ముఖ్యమంత్రిని కోరుతాన వీహెచ్ హామీ ఇచ్చారు.మాజీ ఎంపీ బుర్ర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలు శత్రువులు ఎవరో స్పష్టంగా తెలుసుకొని శత్రువులపై యుద్ధం చేయాలని,బీసీలు చేసే ప్రతి పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణంగా అండగా నిలుస్తుందని అని చెప్పారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించాలని ఆయన సూచించారు.మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరపత్రి అనిల్ మాట్లాడుతూ వ్యతిరేకంగా కోర్ట్ లు బీసీలకు తీర్పులు వ్యతిరేకంగా ఇవ్వడం బాధాకరమని అన్నారు.మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ 9వ షెడ్యూల్ విషయంలో మొదటి నుంచి కట్టుబడి ఉందని ప్రకటించారు.జాతీయ బిసి నేత హరిచంద్ర మండల్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు బీసీలకు దక్కడ లేదని దానికి అగ్రకులాల పాలననే ముఖ్య కారణం అని అన్నారు. పోరాటాలు చేసి బీసీలు తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.సూరజ్ మండల్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం మాట్లాడుతూ, తెలంగాణలో పోరాటాలు సర్వ సాధారణమని బీసీలు పోరాటాలు చేసి బీసీ సమాజాన్ని మేల్కొలిపి రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ బీసీల పోరాటానికి పూర్తిగా మద్దతు ఇస్తుందని ప్రకటించారు.సిపిఐ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందని చెప్పారు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీల కోసం కొట్లాడం లేదని విమర్శించారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ,బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు తమిళనాడులో పెరియార్ ఆదర్శంగా తెలంగాణలో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ,బీసీ ఎస్సీ ఎస్టీలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మధుయాష్ కి మాట్లాడుతూ,ఒక నెత్తురు చుక్క రాలకుండా బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ మహారాజ్ రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీల ఆకాంక్షలు బీసీ రిజర్వేషన్లు నెరవేర్చేందుకు వ్యూహంతో కూడిన రాష్ట్ర వ్యాప్త పోరాటాలు చేస్తామని, విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో నల్పరెడ్డి శాతం రిజర్వేషన్లుసాధిస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ నేతలు ఐలి వెంకన్న గౌడ్ దుర్గయ్య గౌడ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూర రాజు కె.వి గౌడ్ చెన్నా శ్రీకాంత్, వేణు,కొండల గౌడ్, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కార్యవర్గ సభ్యులు మంగలి పల్లి శంకర్ లతోపాటు పలువురు ఏఐఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పున్నం దేవరాజ్ గౌడ్ బీసీ సంఘాల నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ రాపోలు జ్ఞానేశ్వర్ ఎర్ర మాద వెంకన్న లింగేష్ యాదవ్ పెద్ది జగదీష్ , బొమ్మ రఘురామ్ నేత సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న భూములను కాపాడండి..

### ఆర్టిఐ రక్షక్ శ్రవణ్ కుమార్..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
అక్టోబర్ 24,హస్తి నా పురం డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 60 లో ప్లాట్ నెంబర్ 332 పక్కన దాదాపు 700గజాల ప్లాట్ ను కబ్జా చేస్తున్నారని సరూర్నగర్ తహసిల్దార్,ఎల్బీనగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్టు శ్రవణ్ కుమార్ తెలిపారు.ప్రాథమిక పాఠశాల ఎదుట కబ్జాకు గురవుతున్న స్థలంలో టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని,దురదృష్టవశాత్తు టిఫిన్ సెంటర్ల సిలిండర్లు పేలితే పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఎలాంటి రక్షణ చర్యలు లేవని, బస్తీ దవాఖానకు వెళ్లడానికి చోటు లేకుండా చేస్తున్నారని వాటిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ వినతి పత్రంలో కోరామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, సూరి పాల్గొన్నారు.



తేది: 24-10-2025
శ్రీయుత గౌరవనీయులైన జి.హెచ్.ఎం.సి కమీషనర్ గారికి నమస్కరిస్తు వ్రాయనున్న విన్నపము.
ఆర్యా!
విషయము: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నందున తగు చర్యలు తీసుకొనుట గురించి - అభ్యర్ధన.
******
తమరితో మనవి చేయునది ఏమనగా శ్రీరమణ కాలనిలో గల సర్వే నెం. 60 ప్లాట్ నెం. 332 గల ప్లాటు ప్రక్కన ఉన్న ప్రభుత స్థలాని ఆక్రమించుకొని 7 కమర్షియల్ షటర్ నిర్మాణము జరిగినది. ఇట్టి ప్రభుత్వ స్థలం విస్తిరణ మొత్తము 700 గజాలు, సుమారు 150 నుంచి 200 గజాల స్థలాని ఆక్రమించడం జరిగినది. ఇట్టి 700 గజాల స్థలం ఆక్రమన కాకుండా తగు చర్యలు నిమ్మితము తిసుకోగలరని మరియు ఇట్టి మిగిలిన స్థలాన్ని పార్కింగ్ మరియు హోటల్ నిర్మాణము సాగించకుండా చేయగలరని మా యొక్క అభ్యర్ధన.
ఇట్టి ప్రభుత్వ స్థలాన్ని విచారణ పరిశీలించి ఆక్రమించకుండా కాపాడగలరని మా యొక్క మనవి.
దీని ప్రతి:
సంబంధిత పత్రములు జతపరచనైనది.
ఇట్లు
నందనవనం కాలని వాసులు
(1) U. Sravan kumar cellno- 9505002999
(2) B. 6304537887
(3) 9700663789
(4) M 8121403333

## ఎల్లారెడ్డి గూడ బస్తీలలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం..

### ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి..






ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మతో కలిసి సోమాజిగూడ డివిజన్ లో ఎల్లారెడ్డిగూడ బస్తీలలో ఇంట్టింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,కేసిఆర్ హయాంలో జరిగిన పథకాల అమలు,అభివృద్ధిని ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు మహేష్ యాదవ్,శేఖర్,దేవేందర్‌రెడ్డి,ప్రభుదాస్,మరియు ప్రదీప్ చౌదరి,అంజి బాబు,భూత్ ఇంచార్జిలు,స్థానిక నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారస పార్టీ విజయం సాధిస్తుంది

### :కొత్తపేట డివిజన్ భారస పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇటికల యాదగిరి..





ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజు వెంగళ్‌రావు నగర్ పరిధిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత కు మద్దతుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న కొత్తపేట డివిజన్ భారస పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇటికల యాదగిరి ఇట్టి ప్రచారంలో భాగంగా నేతలు ప్రజలను కలుసుకుని అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు,అభివృద్ధి పథకాలు వివరించారు.అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను,ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించారు.ప్రజల ఆదరణతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత ని ఘన విజయంతో గెలిపించాలని కోరారు.

## మాగంటి సునీత కు మద్దతుగా ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి

ప్రజావినికిడి,(చైతన్యపురి):
జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపుమేరకు,ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతుగా ఈరోజు ఉదయం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగలరావు డివిజన్ మధురానగర్ కాలనీలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి,నాయకులు జలంధర్, సాయి, శ్రీధర్,సాయి బిల్లా తదితరులు బూతులవారీగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.





## ఎక్స్పైరీ ఆహార పదార్థాల అమ్మకాలు

# పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్లు..

- పేట్రేగుతున్న కల్తీ రాయుళ్ళ ఆగడాలు..
- తిను బండారాల ప్యాకులపై సరైన వివరాలు ఎక్కడ
- కల్తీలపై ప్రభుత్వ హెచ్చరికలు కేవలం ప్రకటనలకేనా
- కిరాణలో విక్రయించే కాలం చెల్లిన తినుబండారాలు
- చాక్లెట్స్,కేకులు,బ్రడ్, మిఠాయిల ప్యాక్ లపై వివరాలు ఏవి
- అకస్మిక దాడులంటు దళారీలకు ముందే సమాచారం..
- దళారీలతో అధికారుల కుమ్మక్కు
- కల్తీ లపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి..



ప్రజావినికిడి,(హైద్రాబాద్):
మనిషి జీవించాలంటే ఆహారం,నీళ్లు ఎంతో ముఖ్యం.అలాగే తినే ఆహరం కూడా కల్తీ లేని శు భ్రమైనదై ఉండాలి.కాని నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ప్రజాజీవనంలో చోటు చేసుకున్న పరిస్థితులలో ఇంట్లో వండుకోవడం కంటే బయట దొరికే ఆహార పదార్థాలు తినడానికే జనం ఇష్టపడుతుండడంతో అనారోగ్యం సమస్యలు పెరిగి వాటి భారిన పడే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుండగా ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండక పోతే ప్రాణాపాయ పరిస్థితులు తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.
కలుషిత ఆహారం ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని కాలం చెల్లిన తినుబండారాలు, స్వీట్లు,బేకరీ పదార్థాలు తిని చాలామంది అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. కాలం చెల్లిన,పాడైన ఆహార పదార్థాలు తినడం వల్ల విరేచనాలు, వాంతులు,గ్యాస్ట్రిక్ సమస్యలు,ఉదర సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు. కరోనా నేపథ్యంలో ప్రజలు కొంతకాలం ఇంటి ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్యాకేజ్డ్ తినుబండారాలు, బేకరీ పదార్థాల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. ఆ తర్వాత క్రమేపి మళ్లీ యథా మామూలే.బేకరీలు, హోటళ్ల తిండి కోసం జనం క్యూ కడుతున్నారు.బయటి పదార్థాలు కొనే ముందు చాలా మంది వాటి ప్యాక్ పై తయారీ తేది,ఎక్స్ పైరీ తేదీల వివరాలు చూసుకోకపోవడం ఎక్కువ నష్టం కలిగిస్తోంది.

### సరైన వివరాలు ఎక్కడ.?

బేకరీల్లో తయారుచేసే పదార్థాలు ఎన్ని రోజులు నిల్వ ఉంటాయో చెప్పలేని పరిస్థితి.ప్యాకింగ్ చేసిన పదార్థాలపై చాలా వరకు ఎప్పుడు తయారు చేశారు. ఎప్పుడు ఎక్స్ పైరీ అవుతుందనే వివరాలు ఉండటం లేదు.దీంతో కూడా సమస్యలకు కారణమవుతున్నాయి. ప్యాకేజీ యాక్ట్ ప్రకారం విక్రయించే ఆహార పదార్థాలన్నింటిపై తగిన వివరాలు ఉండాల్సిందేనని అధికారులు స్పష్టంచేస్తున్నారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవనే హెచ్చరికలు కేవలం ప్రకటనలకే చెల్లింది. బయట కొనే పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని,లేదంటే అనారోగ్య సమస్యల బారిన పడతారని ఆహార నిపుణులు సూచిస్తున్నారు.
అధికారుల ఉదాసీన వైకరే కల్తీ లకు కారణం
కల్తీపై ప్రభుత్వం భారీ ఎత్తున ప్రకటనలు గుప్పిస్తును కల్తీ దళారులు మాత్రం రోజు రోజుకు విచ్చలవిడిగా రెచ్చిపోతుండడం దురదృష్టకరం.అకస్మిక తనికీలతో కల్తీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు దళారీలతో కుమ్మక్కై కల్తీ నిరోదక చర్యలకు తూట్లు పోడుస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అకస్మిక దాడులంటు ఉదరగొడుతు ముందే దళారీలకు సమాచారం అందించి అంతా సవ్యంగా ఉందని సమర్థించుకునే అధికారుల వ్యవహర శైలి ప్రజల ప్రాణాలను తీస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ స్పందించి కల్తీ రాయుల్లతో కఠిన చర్యలు తీసుకుంటు సంబందిత అధికారుల పనితీరుపై సమీక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.
కిరాణాలలో కాలం చెల్లిన తిను బండారాలు.
నగరంలోని పలు కాలనీలలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కిరాణా షాపుల్లో కాలం చెల్లిన తినుబండారాలను విచ్చలవిడిగా యధ్ధేశ్చగా విక్రయిస్తున్నారు.చిన్న పిల్లలు తినే చాక్లేట్స్, కేకులు,బ్రడ్,తో పాటు మిఠాయిల ప్యాక్ లపై సరైన వివరాలు కనిపించడం లేదని, అవి ఎప్పుడు తయరు చేసారో ఎప్పటి వరకు తినవచ్చో తెలియని పరిస్థితి.ఇలాంటి వాటిని తినే పిల్లల ఆరోగ్య పరిస్థితేంటనే విమర్శలు గుప్పు మంటున్నాయి. అయితే కిరాణ షాపుల్లో విక్రయించే తినుబండారాలను తనికీ చేసే సంబందిత అధికారుల జాడేలేదు. ఏది ఏమైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కల్తీ రాయుళ్ళ ఆగడాలపై కఠిన చర్యలు తీసుకొని కల్తీ విషకోరల నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నూతన సి సి రోడ్



**ప్రజవికికి,(జూబ్లీహిల్స్):** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 15.50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న పార్క్ లో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ స్థలమును బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్ గారితో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యత మరియు లెవెల్స్ సరి చూసుకుంటూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని,పార్కును అభివృద్ధి చేసే పనులు త్వరగా పూర్తిచేయాలని. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హిమేష్ ను పరామర్శించిన ఎస్సిడిడి కమిషనర్ ఎన్.క్షితిజ..

### తక్షణ చికిత్స కోసం 5 లక్షల మంజూరు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):అక్టోబర్ 24,** జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్, నిన్నటి రోజున పిడుగుపాటు వల్ల కాలిన గాయాల పాలయ్యాడు. అతనిని రాత్రికి రాత్రే జిల్లా అధికారి మరియు వసతి గృహ సంరక్షకుడు రాజధాని నగరంలోని యశోద (సికింద్రాబాద్) హాస్పిటల్ నందు చికిత్స కొరకు చేర్పించడం జరిగింది. ఈ విషయాన్ని జగిత్యాల డి ఎస్ సి డి ఓ సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ అడ్లూరి లక్ష్మణ్ కమిషనర్ ఎన్. క్షితిజ మేడం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇదిలా ఉండగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని గమనించేందుకు మరియు అతని తల్లిదండ్రులను పరామర్శించేందుకు కమిషనర్ క్షితిజ మేడం యశోద ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అలాగే ఆ విద్యార్థి యొక్క చికిత్సకై అత్యవసరంగా 5.00 లక్షల రూపాయలను మంజూరుచేసి, విడుదల చేసి, వసతిగగృహ సంరక్షకుని ఖాతాలోకి బదిలీ చేయడం జరిగింది. ఆ విద్యార్థికి అవసరమయ్యేటి వైద్య ఖర్చులను మన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖనే భరిస్తుందని కమీషనర్ హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు హిమేష్ కు పిడుగుపాటు ప్రమాదం జరగడంతో ఈ సమాచారాన్ని సంబంధిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కమిషనర్ క్షితిజ మేడం, అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ సార్ లకు జగిత్యాల జిల్లా డిఎస్డివో సమాచారం అందజేయడం జరిగింది.తక్షణమే మంత్రి కమిషనర్ మేడం స్పందించడం, తగు చొరవ తీసుకున్న అడిషనల్ డైరెక్టర్ కు డి ఎస్ సి డి ఓ రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.యశోద ఆసుపత్రిలో హిమేష్ కు మెరుగైన చికిత్స అందుతున్నదని మంత్రి కమిషనర్ మేడం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు.

# గన్స్ ఉపయోగించిన వారి పై చర్యలేవి..

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. - దెక్కన్ సిమెంట్ డబ్బుల వసూల వ్యవహారంలో గన్స్ ఉపయోగించిన వారిపై చర్యలు తీసుకోవాలి..**

**బీఆర్ఎస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు..**

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.. మాజీ బిసి కమిషన్ మెంబెర్ కుషోర్ గౌడ్, నగేష్ ముదిరాజ్..**






**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**దెక్కన్ సిమెంట్ డబ్బుల వసూల వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు రోహిన్ రెడ్డి కొండా సురేఖ ఓఎస్డి సుమంత్ ల మధ్య చెలరేగిన దెక్కన్ సెమెంట్ వారి నుండి డబ్బులు వసూల పంపిణి విషయంలో గన్స్ ఉపయోగించారనే వివాద అంశంపై బీఆర్ఎస్ పార్టీ తరపున గన్ను ఉపయోగించిన రోహిన్ రెడ్డి కొండా సురేఖ ఓఎస్డి సుమంతులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,బిసి కమిషన్ మెంబర్ కిషోర్ గౌడ్,నాగేష్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలు కలకలలాడాయని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసి గన్స్ తో బెదిరింపులు చేస్తూ వసూలకు పాల్పడుతు పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్రాన్ని మరో బీహార్ లా తయారు చేసేపనిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమాగ్నమై ఉన్నటున్నారని ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్టానికి, హైదరాబాద్ నగరానికి కేసీఆర్ కేటీఆర్ అనేక రకాల పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తే.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొత్త పరిశ్రమలు తేపోగా ఉన్న పరిశ్రమల యాజమాన్యాల వద్ద కాంగ్రెస్ నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పే రోజులు రానున్నాయని అన్నారు.

## పెళ్లి సందడిలో సీఎం వెంట బిజెపి నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి మాటామంతి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో షాద్ నగర్ బిజెపి నేత శ్రీవర్ధన్ రెడ్డి - ఘనంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుమారుడి వివాహ వేడుకలు..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అదేవిధంగా అప్పటి పాలమూరు జిల్లాలో ఎమ్మెల్సీగా సేవలందించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరువురు నాయకులు
కలుసుకున్న సందర్భంగా గత జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు. వారి జ్ఞాపకాలకు వేదిక ఓ వివాహ వేడుక అని చెప్పవచ్చు.బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుమారుడి వివాహం సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేశారు.అదే వివాహ వేడుకకు స్థానిక నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి సైతం హాజరయ్యారు. వివాహ వేడుకలు శ్రీ వర్ధన్ రెడ్డిని గుర్తించిన రేవంత్ రెడ్డి ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసిన అప్పటి అభ్యర్థి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అదే విధంగా పాలమూరు రాజకీయ విశేషాలు తదితర అంశాలను ఈ సందర్భంగా టూకీగా గుర్తు చేసుకున్నారు. వధూవరులను ఆశీర్వదించినప్పటి నుండి అదే విధంగా ఆయన తిరుగు ప్రయాణం అయ్యేవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి చేయి పట్టుకుని మాట్లాడుకుంటూ సాగారు.ఈ దృశ్యం పెళ్లి సందడిలో అందరిని విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని మీడియా పలకరించగా ఆయన మాట్లాడుతూ,గత ఉమ్మడి పాలమూరు జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.ఇదే వివాహ వేడుకలు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర హోం మరియు సహకార శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితర ప్రముఖులు కూడా హాజరయ్యారు.

# పోటీ పరీక్షలో రాణించడం అంత ఆషామాషీ కాదు..

**తెలంగాణ ఎస్ సి డి డి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వుప్పు సత్యనారాయణ...**

**ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కే.లత ఆధ్వర్యంలో గ్రూప్ 2 అధికారి శ్యామ్ సుందర్ కు అభినందన సభ...**

**పాల్గొన్న హెచ్ డబ్ల్యు ఓ ల జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.పద్మ..**







**ప్రజావినికిడి,(సూర్యాపేట):** సూర్యాపేట జిల్లా డీఎస్సీడీవో పరిధిలోని ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్యామ్ సుందర్ రెడ్డి గ్రూప్ 2 పోటీ పరీక్షలలో ఉత్తీర్ణుడై గ్రూప్ 2 అధికారిగా నియామక పత్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా సూర్యాపేటలోని ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్ట్రీయల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీమతి కే.లత ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పోటీ పరీక్షల్లో కసి పట్టుదల క్రమశిక్షణ ఉంటే తప్ప నేగ్గటం అంత ఆషామాషీ కాదని, గ్రూప్ 2 అధికారిగా నియమితులైన, శ్యామ్ సుందర్ రెడ్డి భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. పట్టుదల మనిషని, అతను వరుసగా పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తూనే ఉన్నాడని కొనియాడారు.సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లోని అసోసియేషన్లు అన్ని ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వుప్పు సత్యనారాయణ అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సంఘాలన్నీ వెంటనే ఉద్యమ బాట పట్టాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కే.లత, మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ సూర్యాపేట జిల్లా డీఎస్సీడీవో పరిధిలోని ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ గ్రూప్ 2 అధికారిగా పదోన్నతి పొందడం గర్వకారణం అని అన్నారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.పద్మ మాట్లాడుతూ,గ్రూప్ 2 అధికారిగా నియమితులైన శ్యాంసుందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఆయన అభినందన కార్యక్రమానికి అన్ని సంఘాలను ఆహ్వానించి ఏకతాటి మీదికి తీసుకొచ్చిన సూర్యాపేట జిల్లా కార్యాలయ సూపరెంటెండెంట్ మరియు ఎవెస్ డబ్ల్యూఓ శ్రీమతి కే.లత తీసుకున్న చొరవను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ హెచ్ డబ్ల్యు ఓ లు ఇందిర, ఉప్పలయ్య, నాగేందర్,నిర్మల, శ్వేత,కమలాకర్, ముత్యాలరావు, మెహబూబా,భాస్కర్, ఉస్మాన్,నాగరాజు మరియు కార్యాలయ సిబ్బంది రవి వర్మ, రాధ,యాదగిరి, యాదయ్య, తదితరులు హాజరయ్యారు. అనంతరం గ్రూప్ 2 అధికారిగా నియమితులైన శ్యాంసుందర్ రెడ్డినీ ఘనంగా సత్కరించారు.ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా గెలుపొంది మొదటిసారి సూర్యాపేటకు వచ్చిన వుప్పు సత్యనారాయణ ను, ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీమతి లత ను,సూర్యాపేట జిల్లా హెచ్ డబ్ల్యు ఓ ల అధ్యక్షురాలు గా ఎన్నికైన సిహెచ్. పద్మను మినిస్టీరియల్ సిబ్బంది సంఘం మరియు హెచ్ డబ్ల్యు ఓ ల అసోసియేషన్ లు ఘనంగా సత్కరించాయి.

## షాద్ నగర్ టీఎన్జీవో ప్రచార కార్యదర్శి పోలె శ్రీహరి మాతృమూర్తికీ నివాళులు అర్పించిన..

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ కౌన్సిల్ నాయకులు ఖాజాపాషా (కేపీ)**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూఖ్ నగర్ మండలంలోని బూర్గుల గ్రామానికి చెందిన షాద్ నగర్ టీఎన్జీవో కార్యదర్శి పోలె శ్రీహరి తల్లి పోలె సాయమ్మ శుక్రవారం ఉదయం మృతి చెందారు.ఈ సందర్భంగా ఆమె మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF) స్టేట్ కౌన్సిల్ ఖాజాపాషా (కేపీ) గ్రామానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుమారుడు శ్రీహరిని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి,కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జిల్లాస్థాయి జానపద నృత్యం పోటీలలో సత్తా చాటిన బోడుప్పల్ జెడ్పి విద్యార్థినులు ...




**ప్రజావినికిడి,(బోడుప్పల్):**,సమగ్ర శిక్ష తెలంగాణ ఎస్సీఈఆర్టీ నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్యం పోటీలలో మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ విద్యార్థినిలు సత్తా చాటారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు కుమారి ఎ.అఖిల మరియు కుమారి పూజ పదవ తరగతి విద్యార్థినిలు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి పొందినారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ టీచర్ శ్రీమతి టీ.జ్యోతి, ప్రధానోపాధ్యాయులు బి.రవికుమార్ ఉపాధ్యాయుని మరియు ఉపాధ్యాయులు కే.శ్రీదేవి,జి.అశోక్ కుమార్, శ్రీరాం ప్రసాద్, పి.వెంకటేశ్వర్, విద్యాసాగర్, అనిల్ కుమార్, హనుమంతు, అంజనేయ నాయక్, ప్రేమ్ కుమార్,మార్టిన్, సరస్వతి,భాగ్యలక్ష్మి, మాధురి,నలిని, సత్యవతి,హశ్లీ సంధ్య, మంజు,సునీత తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.


## మండల కాంగ్రెస్ పార్టీలో కలహాలతో

## పార్టీ మారనున్న పలువురు నాయకులు....

**బయ్యారం/ :అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**
మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తారస్థాయికి చేరి ఒకరినొకరు విమర్శించుకుంటూ,సోషల్ మీడియా వేదికగా వివాదాలు తారాస్థాయికి చేరడం వరకు వెళ్ళింది.ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరిపై భౌతిక దాడులు చేసుకోవడం,పోలీస్ స్టేషన్ లో కేసుల వరకు వెళ్లడంతో మనస్థాపం చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్,బీజేపీ పార్టీలలో చేరేందుకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీలో చెలరేగిన అంతర్గత కలహాలను సర్దిచెప్పే విధంగా ఎవరు ప్రయత్నించకపోవడంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రమాదంలో పడడం ఖాయమని పార్టీ వీడే నాయకుల వాదన.సొంత పార్టీలో అవమానాలు,ఇబ్బందులు ఎదుర్కోలేక పార్టీ నుండి తప్పుకొని ఇతర పార్టీల వైపు చేరేందుకు తమ ప్రయత్నాలను కొనసాగించేందుకు ముమ్మర ప్రయత్నాల చేస్తున్నట్లు సమాచారం.

## వంగర గురుకులంలో

## రాంపూర్ విద్యార్థిని ఆత్మహత్య...





**హుజురాబాద్/ :అక్టోబర్ 24 ,ప్రజావినికిడి** హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే పదవ తరగతి విద్యార్థిని హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.వనం తిరుపతి కుమార్తె రాంపూర్ వాసి అయిన ఈ విద్యార్థిని వంగర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. దీపావళి సెలవుల అనంతరం ఆమె గురువారం పాఠశాలకు తిరిగి వెళ్లింది.శుక్రవారం ఉదయం ఆమె తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, హాస్టల్లో ఉండలేకపోతున్నాను అని చెప్పినట్లు సమాచారం.దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే వంగర గురుకుల పాఠశాలకు వెళ్లారు. వారు అక్కడికి చేరుకునే సరికే విద్యార్థిని డార్మెంటరీ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో రాంపూర్ గ్రామంలో గురుకుల పాఠశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యాయులు




**రాయపర్తి/ :అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**మండలంలోని కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండ్లి సాత్విక 6 వ తరగతి చదువుతోంది. ఇటీవల సాత్విక తల్లి అకస్మాత్తుగా మరణించగా సాత్విక చదువుల నిమిత్తం పాఠశాల ఉపాధ్యాయులు 20,000 రూపాయలు పోస్టల్ బాండ్ రూపంలో ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని తండ్రి కుమారస్వామి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,ఉపాధ్యాయులు రామ్ రెడ్డి,ఆచార్య,సత్యనారాయణ, రఘు,శ్యాంసుందర్,వెంకటేశ్వర్లు, నాగరాజు, స్వామి,బొజ్యా,శివ కృష్ణ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఓర్సు రాజేందర్

**నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**నర్సంపేట/ :అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**
నర్సంపేట పట్టణానికి చెందిన ఓర్సు రాజేందర్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓర్సు రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాలుగా బీసీల బలోపేతానికి నిత్యం కృషి చేస్తున్న డ్యాగల శ్రీనన్న పోరాటాలను చూసి నేను కూడా బీసీ సమాజం మార్పు కోసం, అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ బీసీ ల సమస్యలపై పోరాటం చేస్తాను డ్యాగల శ్రీనన్న నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో బీసీల బలోపేతంతో పాటు ఐక్యత కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి ఓర్సు ముత్తయ్య, బీసీ సంఘం నాయకులు, ఓర్సు ఇంద్రయ్య, సాయికుమార్, సారంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సేద్యానికికి అండగా ఉంటాం..

**పత్తి,వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**చిల్కమర్రి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం..**

**కొత్త పేట పిఎసిఎస్ లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు..**

**మద్దతు ధరతో అన్నదాతలను ఆదుకుంటామని హామీ..**

**నాణ్యతల విషయంలో జాగ్రత్త తీసుకోవాలని సూచన..**



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**
అన్నదాతకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది..వారు పండించే పంటకు మద్దతు ధర ఉంటుంది..చివరిదాకా అన్ని విధాల రైతులకు అండగా ఉండేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే..అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో కొత్తపేట గ్రామంలో పిఎసిఎస్ లో వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో పత్తిని ప్రస్తుతం 8110 కి క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు.అలాగే వరికి 2389 తో పాటు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఇక మొక్కజొన్న రూ. 2400 మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### నాణ్యత పాటించండి.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రైతులు ధాన్యం,పత్తి విషయంలో నాణ్యత పాటించి మంచి ధరలను అందుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. సన్నబియ్యానికి కూడా మంచి ధర ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారం రోజుల లోపే డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనవసరంగా ఎవరో చెప్పిన మాటలు విని రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోకూడదని, ప్రభుత్వం ద్వారా మంచి ధర వస్తుందని వెల్లడించారు. అధికారులు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తన



దృష్టికి తీసుకురావాలని రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రైతుల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,ఇబ్రహీం, దామోదర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నెంబర్ వన్‌గా తెలుగుజాతి

## తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



అమరావతి,: **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**
తెలుగుజాతికి తిరుగులేదని.. ప్రపంచంలో నెంబర్ వన్‌గా తయారవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దుబాయ్ లీమెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచమంతా రాణిస్తున్నారని గుర్తు చేశారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారని వ్యాఖ్యానిం చారు. గల్ఫ్ దేశాల నుంచి తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం ద్రబాబు మాట్లాడారు. 30 ఏళ్ల ముందు ఐటీని ప్రోత్సహించానని.. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయని తెలిపారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే.. ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్




తీసుకువస్తున్నామని వెల్లడించారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామని సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న సీఎం ..15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

## సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్, **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**



అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# నేడే నాగుల చవితి పర్వదినం

## పుట్టలో పాలు పోయడం ఆచారం

**:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**
హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్టాల్లో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపుకోనున్నారు. వ్యవసాయానికి దన్నుగా పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను



చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈ రోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగదోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.

# ఏపీకి తుపాను ముప్పు...

## అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి అనిత

అమరావతి, **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఈడీ దీపక్ తో పాటు ఇతర కీలక అధికారులు పాల్గొన్నారు. తుపాను సన్నద్ధత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై హోంమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రస్తుత పరిస్థితిని హోంమంత్రికి వివరించారు. నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం సోమవారానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం భారీ వర్షాలు, ఆదివారం అతి భారీ వర్షాలు, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో తుపాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రభావితమయ్యే జిల్లాల యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. "తుపాను కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడటమే మన ప్రథమ కర్తవ్యం. ఇందుకోసం ముందస్తు సహాయక చర్యలను పటిష్టంగా అమలు చేయాలి" అని హోంమంత్రి స్పష్టం చేశారు. సహాయక చర్యల నిమిత్తం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అవసరమైన ప్రాంతాలకు వెంటనే తరలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో 24/7 పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు, అధికారులకు చేరవేయాలని తెలిపారు.

# కొలికపూడి వ్యవహారంపై చంద్రబాబు అసహనం..

## పల్లా అపాయింట్‌మెంట్ కోరిన కొలికపూడి!

అమరావతి,: **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీలో చెలరేగిన వివాదం కొత్త మలుపు తీసుకుంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య నడుస్తున్న మాటల యుద్ధంపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసినప్పటికీ, ఈ వ్యవహారం సద్దుమణగడం లేదు. తాజాగా కొలికపూడి శ్రీనివాసరావు.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు



పల్లా శ్రీనివాసరావు అపాయింట్‌మెంట్ కోరడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎంపీ కేశినేని చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే కొలికపూడి సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేయడంతో ఈ వివాదం ప్రారంభమైంది. విషయం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన దుబాయ్ నుంచే పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి, వివాదంలో ఉన్న నేతలతో మాట్లాడాల్సిన అవసరం లేదని, ఎవరినీ పార్టీ కార్యాలయానికి పిలవవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఇంత సీరియస్‌గా ఉన్న తరుణంలో, ఆయనే స్వయంగా జోక్యం చేసుకోవద్దని చెప్పిన తర్వాత ఎమ్మెల్యే కొలికపూడి.. పల్లా అపాయింట్‌మెంట్ కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈరోజు పల్లా శ్రీనివాసరావుతో కొలికపూడి భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సమావేశంలో, తాను ఎంపీ కేశినేనిపై ఎందుకు పోస్టులు పెట్టాల్సి వచ్చిందో వివరణ ఇచ్చేందుకు ఆయన సిద్ధమైనట్లు తెలుస్తోంది. అధిష్ఠానం ఆదేశాలను మీరినట్లు కనిపించినా, తన వాదనను వినిపించాలనే ఉద్దేశంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, ముఖ్యమంత్రి వద్దన్న తర్వాత కూడా ఈ భేటీ జరగనుండటంతో ఈ వివాదం ఇకపై ఎటువైపు దారి తీస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అడవులు జాతి సంపద... ప్రతి అంగుళం అమూల్యం

## - రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల వర్క్ షాప్ లో ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి,: **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి**
'అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయలకు తావుండదు. రాజీకి తావుండదు. అడవులు జాతి సంపద, ప్రతి అంగుళం అమూల్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడవుల రక్షణ విషయంలో మార్గదర్శకం చేస్తున్నారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాల'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తే తన సొంత ఇలాకాలోని అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమించుకుంటే, అప్పటి వ్యవస్థలో అధికారులు ఎందుకు మిన్నకుండిపోయారో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగడానికి వీల్లేదని, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అటవీ భూమి అంగుళం కబ్జా అయినా వేగంగా స్పందించాల్సిన బాధ్యతను అటవీ అధికారులు తీసుకోవాలని చెప్పారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "అటవీ శాఖలో విభిన్నమైన బాధ్యతలు పంచుకోవడానికి సరిపడినంత సిబ్బంది లేరని ప్రతి సమీక్షలోనూ అధికారులు నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ సమస్య అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందు ఉంచాం. సిబ్బంది నియామకం వ్యవహారంలో పూర్తి స్థాయి పారదర్శకత పాటించాలి. ఎలాంటి సిఫార్సులకు తావివ్వవద్దు. అడవుల్ని సంరక్షించాలంటే అటవీ శాఖ అధికారుల భద్రత ప్రధానమైనది. అటవీ సిబ్బంది భద్రత పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి స్పష్టతతో ఉంది. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. విధి నిర్వహణలో ఇబ్బందులు ఉంటే వ్యక్తిగతంగా నన్ను కలిసి సమస్యను చెప్పండి. శ్రీశైలం ఘటన నా దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నాను. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశాం. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దు.

మానవులు - జంతువుల సంఘర్షణను అరికట్టేందుకు ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్లాలి. రాష్ట్ర సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మదపుటేనుగుల సంచారం ఎక్కువగా ఉంది. చిత్తూరు జిల్లాలో సమస్య పరిష్కారానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తీసుకువచ్చాం. శ్రీకాకుళంలో తొమ్మిది ఆడ ఏనుగులు సంచరిస్తున్నట్టు సమాచారం ఉంది. ఇవి ఒడిశా నుంచి వచ్చాయి. ఒడిశాలో మైనింగ్ పెరిగిపోవడంతో అవి ఇటు వైపు వలస వచ్చినట్టు తెలుస్తోంది. మన రాష్ట్రంలో అవి తిరుగుతున్న ప్రాంతం మొత్తం పంట పొలాలున్న ప్రాంతం. ఈ సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి వాటిని తిరిగి మళ్లించేందుకు చర్యలు తీసుకుంటాం.

అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, గిరిజనుల కోసం ఏదైనా చేయాలన్న తపన, నిబద్ధతతో పని చేయాలని ముందుకు వచ్చే అధికారులకు కూటమి ప్రభుత్వం తరఫున మావంతు సహకారం అందిస్తాం. అడవులను కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకుంటూ పచ్చని హరితాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం" అన్నారు.

# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఎపి

## సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు

## బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ



అమరావతి,: **:అక్టోబర్ 24 ,ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.






# మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బు భరించలేనంత బాధను జయించాను





మైదానంలో అతడొక పరుగుల యంత్రం. క్రీజులోకి వచ్చాడంటే మెరుపు షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాడు. ఐపీఎల్‌లో ఎన్నో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ఈ కుర్రాడు.. టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా అవతరించాడు. ఇటీవలే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా.. జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు తిలక్ వర్మ .ఉత్కంఠ రేపిన ఫైనల్లో చిరస్మరణీయ ఆటతో అభిమానుల గుండెల్లో నిలిచిన తిలక్.. మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బుతో బాధ పడ్డాడు. ఇప్పటివరకూ రహస్యంగానే ఉన్న ఈ విషయాన్ని 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్'అనే షోలో వెల్లడించాడీ చిచ్చరపిడుగు. ఇంతకూ ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డాడో తెలుసుకుందాం.పొట్టి క్రికెట్‌లో దూకుడే కాదు పరిస్థితులకు తగ్గట్టు ఆడడం ఎంతో ముఖ్యం. అవసరాన్ని బట్టి గేర్ మార్చి.. మ్యాచ్ విన్నర్‌గా నిలిచే ఆటగాళ్లు కొందరే. అలాంటి వాళ్లలో తిలక్ వర్మ ఒకడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో పరుగలు వరద పారించిన ఈ యువకెరటం.. టీమిండియా తరఫున హ్యాట్రిక్ టీ20 శతకాలతో చరిత్ర సృష్టించాడు. అంటే కాదు ఫిట్‌నెస్‌లోనూ తిరుగులేని తిలక్.. గడ్డు రోజుల్ని ఎదుర్కొన్నాడు. 2022లో భారత ఏ జట్టుతో పాటు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాడీ యంగ్ క్రికెటర్.తొలి అనధికారిక టెస్టులో విధ్వంసక బ్యాటింగ్ చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 33 బంతుల్లోనే సెంచరీ కొట్టేశాడు. అయితే.. ఆ తర్వాత ఒక్కసారిగా అనారోగ్యంతో ఇబ్బంది పడ్డాడు. అప్పటిదాకా దంచేసిన అతడు 101ఆ సమయంలో ముంబై ఇండియన్స్ సహ యజమాని ఆకాశ్ అంబానీ.. బీసీసీఐ ఎంతో సహకరించారు. వెంటనే ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందించారు. వారి సాయాన్ని నేను మరువలేను అంటున్నాడీ ఆసియా కప్ హీరో.'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' అనే టీవీ షోలో హోస్ట్ గౌరవ్ కపూర్ తో మాట్లాడుతూ సంచలన విషయాలు పంచుకున్నాడు తిలక్. 'నా మొదటి ఐపీఎల్ తర్వాత ఆరోగ్య సమస్యలు మొదలయ్యాయి. అయితే.. నేను ఫిట్‌గా ఉండేందుకు ప్రాధాన్యం ఇచ్చేవాడిని. కానీ, నా వల్ల కాలేదు.ఐస్ బాత్ మాత్రమే చేసేవాడిని. అయితే.. నా శరీరానికి కోలుకు నేందుకు తగినంత సమయం ఇవ్వ లేదు. విశ్రాంతి తీసుకోవాల్సిన రోజుల్లోనూ జిమ్‌కు వెళ్లేవాడిని. ఫలితంగా కండరాల మీద ఒత్తిడి పెరిగి.. ముక్కలవ్వసాగాయి. ఫలితం గా. నరాలు చాలా గట్టిగా మారేవి. అప్పుడు నేను బంగ్లాదేశ్‌లో ఏ జట్టుతో అనధికారిక టెస్టు ఆడుతున్నా. కండరాల నొప్పిని భరిస్తూనే సెంచరీ కొట్టాను. కానీ, శతకం తర్వాత నా కళ్లు మసకగా మారాయి.నా చేతి వేళ్లు ఎటూ కదల్చడానికి వీల్లేకుండా బిగుసుకుపోయాయి. అప్పుడు నేనొక బండరాయిలా మారినట్టు అనిపించింది. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాను.. డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాక చేతుల నుంచి గ్లోవ్స్ రాకపోవడంతో కత్తిరించారు. నా పరిస్థితి తెలియగానే ముంబై ఇండియన్స్ నుంచి ఆకాశ్ ఫోన్ చేసి ఆరా తీశాడు. అప్పటి బీసీసీఐ కార్యదర్శి జై షాతో ఆయనే మాట్లాడి వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. నన్ను పరీక్షించిన వైద్యలు ముందే అస్పత్రికి రావాల్సిందని.. ఇంకొంచెం ఆలస్యం చేసి ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉండేవని, ప్రాణాపాయం ఉండేదని అన్నారు. నరాల ద్వారా ఇంజక్షన్ ఇవ్వాలని చూశారు. కానీ. చేతులు గట్టిగా మారడంతో సూదులు విరిగిపోయేవి. ఆ సమయంలో నన్ను అమ్మ ఎంతో బాధ పడింది. కానీ.. వైద్యుల మెరుగైంది. కొన్ని నెలలు విశ్రాంతి తీసుకున్నాక ఎన్‌సీఏలో ఫిట్‌నెస్ సాధించాను' అని తిలక్ తన జీవితంలోని క్లిష్టమైన రోజులను ఎదుర్కొన్న తీరును వివరించాడు.

# దేశంలో డిజిటల్ పేమెంట్స్ హవా




గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం వెల్లడించింది. 2024లో జరిగిన చెల్లింపుల్లో 99.7 శాతం లావాదేవీలు నెఫ్ట్, ఐఎంపీఎస్, ఆర్టీజీఎస్, నాచ్, డెబిట్-క్రెడిట్ కార్డులు, యూపీఐ, ఇతర ప్రీ-పెయిడ్ పేమెంట్ సాధనాల వంటి డిజిటల్ పేమెంట్ వేదికల ద్వారానే జరిగినట్టు తెలియజేసింది. మొత్తం లావాదేవీల విలువలో వీటన్నిటి వాటా 97.5 శాతంగా ఉన్నట్టు సెంట్రల్ బ్యాంక్ వివరించింది. చెక్కుల రూపంలో జరిగిన చెల్లింపుల విలువ 2.3 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో నగదు లావాదేవీల విలువ కేవలం 0.2 శాతానికే పరిమితమైనట్టు తేలింది.ఈ ఏడాదిలోనూ.అర్ధ వార్షిక పేమెంట్ సిస్టమ్ రిపోర్ట్-జూన్ 2025 పేరిట ఆర్బీఐ విడుదల చేసిన తాజా నివేదికలో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లోనూ డిజిటల్ పేమెంట్స్‌దే హవా కొనసాగినట్టు రుజువైంది. ఇక వీటిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాటానే 85 శాతం (10,637 కోట్లు)గా ఉండటం గమనార్హం. అయితే మొత్తం లావాదేవీల విలువలో వీటి వాటా 9 శాతమే (రూ.143.3 లక్షల కోట్లు). గత ఏడాది ఇవి వరుసగా 17,221 కోట్లు, రూ.246.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2019లో రూ.18.4 లక్షల కోట్ల విలువైన 1,079 కోట్ల లావాదేవీలు జరిగాయి. కాగా, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) సిస్టమ్ ద్వారా జరిగిన చెల్లింపుల విలువ అత్యధికంగా 69 (రూ.1,079.2 లక్షల కోట్లు) శాతంగా ఉన్నది. అయినప్పటికీ లావాదేవీల సంఖ్య 0.1 శాతం (16.1 కోట్లు) మాత్రమే. దీంతో భారీ లావాదేవీలకు ఆర్టీజీఎస్‌నే అంతా ఎంచుకుంటున్నట్టు స్పష్టమవుతున్నది. చిన్న పేమెంట్స్ అన్నీ యూపీఐ ద్వారానే ఎక్కువగా జరుగుతుండటంతో సంఖ్యాపరంగా లావాదేవీల్లో ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆర్బీఐ వర్గాలు చెప్తున్నాయి. ఇదిలావుంటే నిరుడు లావాదేవీల్లో ఆర్టీజీఎస్‌వి 29.5 కోట్లుగా ఉన్నాయి. వీటి విలువ రూ.1,938.2 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 14.8 కోట్లు, రూ.1,388.7 లక్షల కోట్లుగా ఉన్నాయి.

# మీరు నిద్రపోతున్నా మీ సంపద పెరగాలి



ఉద్యోగాలతో సంతృప్తి లేనివారు, ఇంట్లోనే ఉంటూ డబ్బు సంపాదించాలనుకునే వారి కోసం ఈ ఐడియాలు. మీరు నిద్రపోతున్నా కూడా ఆదాయం వచ్చే టాప్ 5 ఆన్‌లైన్ వ్యాపార ఆలోచనలను ఈ కథనం అందిస్తుంది. డ్రాప్‌షిప్పింగ్, డిజిటల్ ఉత్పత్తులు, అఫ్లియే టెడ్ మార్కెటింగ్ వంటి మార్గాలతో మీ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందండి.చాలా మంది ఉద్యోగాలు చేస్తుంటారు. కానీ, అందులో వారికి సంతృప్తి ఉండదు. ఇష్టంలేకపోయినా.. కుటుంబం కోసం తప్పక ఉద్యోగాలు చేస్తుంటారు. కొత్తగా ఏదైనా చేయాలి? డబ్బు బాగా సంపాదించాలనే ఆలోచన ఉన్న వారి కోసం ఈ ఐడియా. మీరు చేసే వ్యాపారం ఎలా ఉండాలంటే.. మీరు నిద్రపోతున్నా కూడా మీ సంపద పెరుగుతూ ఉండాలి అలాంటి టాప్ 5 ఆన్‌లైన్ బిజినెస్‌లు ఏంటో ఇప్పుడు చూద్దాం.చాలా మంది ఉద్యోగాలు చేస్తుంటారు. కానీ, అందులో వారికి సంతృప్తి ఉండదు. ఇష్టంలేకపోయినా.. కుటుంబం కోసం తప్పక ఉద్యోగాలు చేస్తుంటారు. కొత్తగా ఏదైనా చేయాలి? డబ్బు బాగా సంపాదించాలనే ఆలోచన ఉన్న వారి కోసం ఈ ఐడియా. మీరు చేసే వ్యాపారం ఎలా ఉండాలంటే. మీరు నిద్రపోతున్నా కూడా మీ సంపద పెరుగుతూ ఉండాలి అలాంటి టాప్ 5 ఆన్‌లైన్ బిజినెస్‌లు ఏంటో ఇప్పుడు చూద్దాం .డ్రాప్‌షిప్పింగ్.. దీనిలో మీరు ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయకుం దానే ఇ-కామర్స్ వ్యాపారం చేయవచ్చు. మీరు షాపింగ్ సైట్ నడుపుతుంటే, స్టాక్, డెలివరీ గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి డ్రాప్‌షిప్పింగ్ మంచి ఎంపిక. మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించాలి. ఇందులో మీరు ఉత్పత్తులను జాబితా చేయాలి. కస్టమర్ ఆర్డర్ చేసినప్పుడు, మూడవ పక్షం వస్తువులను డెలివరీ చేస్తుంది, ఆదాయం మీ ఖాతాకు వస్తుంది.డ్రాప్‌షిప్పింగ్.. దీనిలో మీరు ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయకుండానే ఇ-కామర్స్ వ్యాపారం చేయవచ్చు. మీరు షాపింగ్ సైట్ నడుపుతుంటే, స్టాక్, డెలివరీ గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి డ్రాప్‌షిప్పిం గ్ మంచి ఎంపిక. మీరు ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించాలి. ఇందులో మీరు ఉత్పత్తులను జాబితా చేయాలి. కస్టమర్ ఆర్డర్ చేసినప్పుడు, మూడవ పక్షం వస్తువులను డెలివరీ చేస్తుంది, ఆదాయం మీ ఖాతాకు వస్తుంది.అఫ్లియేటెడ్ మార్కెటింగ్.. కమిషన్ లభిస్తుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ఇతర సైట్‌లు దానికి మంచి కమిషన్ ఇస్తాయి. అఫ్లియేటెడ్ మార్కెటింగ్.. ఇంటి నుండి డబ్బు సంపాదించడానికి అఫ్లియేటెడ్ మార్కెటింగ్ అత్యంత ప్రాచుర్యం పొందిన మార్గం. మీరు మీ బ్లాగ్, యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియా లేదా వాట్సాప్ గ్రూప్‌లో కొన్ని బ్రాండ్‌ల ఉతత్పత్తుల లింక్‌లను షేర్ చేయవచ్చు. దాని ఆధారంగా షాపింగ్ తర్వాత మీకు మంచి కమిషన్ లభిస్తుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ఇతర డిజిటల్ ఉత్పత్తులు.. మీరు ఫైనాన్స్, ఫిట్ నెస్, విద్య, వ్యక్తిత్వ వికాసం లేదా మరేదైనా నిపుణులైతే, ఒక ఇ-బుక్‌ను సృష్టించండి, ఆన్ లైన్ కోర్సును సృష్టించండి, దానిని అమ్మండి. ఈ కంటెంట్ సృష్టించబడిన తర్వాత, ఈ కంటెంట్ మీకు సంపాదించడానికి అవకాశం ఇస్తుంది. నోషన్, కాన్వా లేదా గూగుల్ డాక్స్ సహాయంతో డిజిటల్ ఉత్పత్తులను సృష్టించవచ్చు. వాటిని గమ్రోడ్, పేహిప్ లేదా ఉడెమీ వంటి ప్లాట్‌ఫామ్‌లలో విక్రయించవచ్చు.డిజైన్లు ఆసక్తి కలిగి ఉంటే, టీ-షర్టు డిజైన్లు, పోస్టర్లు, కాఫీ మగ్‌లు, మొబైల్ కవర్ల కోసం ప్రింట్ ఆన్ డిమాండ్ మీకు మంచి ఎంపిక. మీరు ఈ డిజైన్లను అప్‌లోడ్ చేసి ప్రింటిఫై, జాజిల్ లేదా టీస్ప్రింగ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో అమ్మవచ్చు. మీరు డిజైన్ బండిల్స్‌ను సృష్టించి ఆన్‌లైన్‌లో అమ్మవచ్చు.డిజైన్లు అమ్మండి.. మీరు డిజైన్లను సృష్టించడంలో ఆసక్తి కలిగి ఉంటే, టీ-షర్టు డిజైన్లు, పోస్టర్లు, కాఫీ మగ్‌లు, మొబైల్ కవర్ల కోసం ప్రింట్ ఆన్ డిమాండ్ మీకు మంచి ఎంపిక. మీరు ఈ డిజైన్లను అప్‌లోడ్ చేసి ప్రింటిఫై, జాజిల్ లేదా టీస్ప్రింగ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో అమ్మవచ్చు. మీరు డిజైన్ బండిల్స్‌ను సృష్టించి ఆన్‌లైన్‌లో అమ్మవచ్చుస్టాక్ కంటెంట్ అమ్మండి.. మీరు ఫోటోగ్రాఫర్ , సంగీతకారుడు లేదా వీడియోగ్రాఫర్ అయితే, మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లలో మీ సృజనాత్మతను ప్రదర్శించవచ్చు. వినియోగదారులు మీ ఫోటో లేదా ఆడియోను కొనుగోలు చేస్తే, మీకు డబ్బు లభిస్తుంది. మీరు సాధనాలను ఉపయోగించి కంటెంట్‌ను కూడా అమ్మవచ్చు. స్టాక్ కంటెంట్ అమ్మండి.. మీరు ఫోటోగ్రాఫర్ , సంగీతకారుడు లేదా వీడియోగ్రాఫర్ అయితే, మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లలో మీ సృజనాత్మకతను ప్రదర్శించవచ్చు. వినియోగదారులు మీ ఫోటో లేదా ఆడియోను కొనుగోలు చేస్తే, మీకు డబ్బు లభిస్తుంది. మీరు సాధనాలను ఉపయోగించి కంటెంట్‌ను కూడా అమ్మవచ్చు.

# మూడో వన్డేకు ఎడ్వర్డ్స్ టీ20ల్లోకి మ్యాక్స్‌వెల్




సిడ్నీ: ఇండియాతో ఆదివారం సిడ్నీలో జరిగే మూడో వన్డేకోసం ఆస్ట్రే లియా జట్టు మార్పులు చేసింది. న్యూ సౌత్‌వేల్స్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్‌ను జట్టులోకి తీసుకున్నది. ఇక రెండు జట్ల మధ్య జరిగే టీ20ల కోసం గ్లెన్ మ్యాక్స్‌వెల్, బెన్ డ్వార్షియస్ కు కూడా అవకాశం ఇచ్చింది. మరో ఫాస్ట్ బౌలర్ మహలి బియర్డ్‌మ్యాన్‌కు కూడా టీ20ల్లోకి తీసుకు న్నారు. ఆటగాళ్ల మార్పు గురించి క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. వన్డే బృందం నుంచి మార్నస్ లబుషేన్‌ను కూడా తప్పిస్తున్నట్లు పేర్కొ న్నది. క్వీన్స్‌ల్యాండ్ షెఫీల్డ్ టోర్నీలో పాల్గొనేందుకు అతనికి పర్మిషన్ ఇచ్చారు.జోష్ హేజిల్‌వుడ్, సీన్ అబ్బాట్ .. టీ20 సిరీస్‌లో చివరి మ్యా చ్‌లను మిస్‌కానున్నారు. హేజిల్‌వుడ్ కేవలం తొలి రెండు టీ20లను మా త్రమే ఆడనున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఆడిన మాథ్యూ కుహ నేమాన్.. రెండో వన్డేకు మిస్ అయ్యాడు. జంపా జట్టులోకి రావడంతో అతన్ని తప్పించారు. అయితే సిడ్నీలో జరిగే మూడో వన్డేకు మళ్లీ అతన్ని తీసుకున్నారు. అదనపు వికెట్ కీపర్‌గా జోష్ ఫిలిప్‌ను తీసుకున్నారు. మ్యాక్స్‌వెల్ చివరి మూడు టీ20 మ్యాచుల్లో ఆడనున్నాడు. 20 ఏళ్ల బౌలర్ బియర్డ్‌మ్యాన్‌ను చివరి మూడు టీ20 మ్యాచ్‌లకు ఎంపిక చేశారు. దేశవాళీ లీగ్ మ్యాచుల్లో బియర్డ్‌మ్యాన్ సంచలనం సృష్టిస్తున్నాడు. దీంతో అతనికి జాతీయ జట్టులో అవకాశం కల్పించనున్నారు. ఇటీవల ఇండియా ఏతో జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియా ఏ తరఫున ఎడ్వర్డ్స్ రాణించాడు. దీంతో అతనికి మూడో వన్డే కోసం పిలుపు ఇచ్చారు.

# అడిలైడ్‌లోనూ అదే తీరు



17 ఏళ్లుగా అడిలైడ్‌లో భారత జట్టుకు ఓటమి లేదు.. పైగా ఇక్కడ వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన అనుభవం.. అంతేకాకుండా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అచ్చొచ్చిన మైదానం. ఇన్ని అనుకూలతల మధ్య రెండో వన్డే బరిలోకి దిగిన టీమిండియా కచ్చితంగా నెగ్గి సిరీసలో నిలుస్తు ందనుకున్న ఆశలు అడియాశలే అయ్యాయి. రోహిత్ ఆకట్టుకున్నా, విరాట్ రెండోసారీ డకౌట్ కాగా.. అటు వరుసగా రెండు విజయాలతో ఆతిథ్య ఆసీస్ జట్టు సిరీస్ కూడా దక్కించుకుంది. అడిలైడ్: అత్యంత పటిష్టమైన జట్టుతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియాకు మరో పరాభవం. ఒత్తిడిని అధిగమిస్తూ వెటరన్ స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (73) బ్యాటింగ్‌లో చెలరేగినా.. బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. ఫలితంగా గురువారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ రెండు వికెట్ల తేడాతో నెగ్గింది. అలాగే మూడు వన్డేల ఈ సిరీసను మరో మ్యాచ్ ఉండగానే 2-0తో దక్కించుకుంది. నామమాత్రపు ఆఖరి వన్డే శనివారం సిడ్నీలో జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (61), అక్షర్ పటేల్ (44), హర్షిత్ (24 నాటౌట్) రాణించారు. స్పిన్నర్ ఆడమ్ జంపాకు నాలుగు, పేసర్లు బార్ట్‌లెట్‌కు మూ డు, స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఆసీస్ 46.2 ఓవర్లలో 265/8 స్కోరుతో గెలిచింది. షార్ట్ (74), కూపర్ (61 నాటౌట్) అదరగొట్టారు. సుందర్, అర్ష్‌దీప్, హర్షిత్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఆడమ్ జంపా నిలిచాడు.కూపర్ అజేయంగా..: ఈ పిచ్‌పై 265 పరుగుల ఛేదన కష్టమే అనిపించినా వన్‌డౌన్ బ్యాటర్ మాథ్యూ షార్ట్, మిడిలార్డర్‌లో 22 ఏళ్ల కూపర్ కనోలీ, ఓవెన్ సులువు చేశారు. భారత బౌలర్లు చివర్లో వికెట్లు తీసి ఉత్కంఠ నెలకొల్పినా.. ఛేదనకు పుష్కలంగా బంతులు మిగిలి ఉండడంతో ఆసీసకు ఇబ్బంది ఎదురుకాలేదు. ఓపెనర్లు హెడ్ (28), మార్ష్ (11) విఫలమయ్యారు. అయితే షార్ట్ మాత్రం రెన్షా (30)తో మూడో వికెట్‌కు 55, కూపర్‌తో ఐదో వికెట్‌కు 55 రన్స్ జోడించి 36వ ఓవర్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత కూపర్ బాధ్యత తీసుకుని హాఫ్ సెంచరీతో అజేయంగా నిలిచాడు. ఓవెన్ సహకారంతో ఆరో వికెట్‌కు 59 పరుగులు జోడించాడు. చివర్లో విజయానికి 34 బంతుల్లో 10 రన్స్ కావాల్సిన వేళ 2 వికెట్లు కోల్పోయినప్పటికీ.. కూపర్ మరో 22 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.ఆదుకున్న రోహిత్-శ్రేయాస: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ స్కోరు 250 దాటగలిగిందంటే రోహిత్ శర్మ పోరాటమే కారణం. అతడికి శ్రేయాస్ సహకరించడంతో మూడో వికెట్‌కు 118 పరుగులు సమకూరాయి. అయితే ఆరంభంలో రోహిత్ తీవ్రంగా తడబడ్డాడు. తానెదుర్కొన్న తొలి 32 బంతుల్లో కేవ లం 8 పరుగులే చేయడంతో పాటు మూడుసార్లు అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అటు పేసర్ బార్ట్‌లెట్ ఏడో ఓవర్‌లో కెప్టెన్ గిల్ (8), విరాట్ (0)ల వికెట్లు తీయడంతో భారత్ తీవ్ర ఒత్తిడిలో పడింది. ఈ దశలో రోహిత్‌కు శ్రేయాస్ జత కట్టాడు. ఆ తర్వాత రోహిత్ 19వ ఓవర్‌లో రెండు సిక్సర్లు, శ్రేయాస్ ఫోర్‌తో 17 రన్స్ రాబట్టారు. ఇదే క్రమంలో ఇద్దరూ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అయితే వీరు స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరగా, అటు హాజెల్‌వుడ్ మధ్య ఓవర్లలో రన్స్‌ను కట్టడి చేశారు. అక్షర్ బౌండరీలతో ఆకట్టుకున్నా మరో ఎండ్ నుంచి సహకారం అందలేదు. ఒకే ఓవర్‌లో అక్షర్, నితీశ్ (8)లను జంపా పెవిలియన్‌కు చేర్చడంతో భారీ స్కోరుపై ప్రభావం పడింది. కానీ తొమ్మిదో వికెట్‌కు హర్షిత్-అర్ష్‌దీప్ (13) జోడీ 37 పరుగులు జత చేయడంతో సవాల్ విసిరే స్కోరందుకుంది.

# పతంజలి క్రెడిట్ కార్డు




యోగా గురువు రాందేవ్ బాబా నేతృత్వంలోని పతంజలి గ్రూప్ ఇప్పుడు కేవలం ఆయుర్వేద ఉత్పత్తులకే పరిమితం కావడం లేదు. తమ కస్టమర్లను డిజిటల్ చెల్లింపుల వైపు ప్రోత్సహించడంలో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆర్బీఎల్ బ్యాంక్‌లతో కలిసి పతంజలి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను మార్కెట్లో విడుదల చేసింది. ఈ కార్డులు పతంజలి స్టోర్లలో షాపింగ్ చేసే వినియోగదారులకు ప్రత్యేక డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్, రివార్డులను అందిస్తాయి. దీన్ని ద్వారా పతంజలి తమ కస్టమర్లకు ప్రతి కొనుగోలుపై అదనపు ప్రయోజనాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంక్ సహకారంతో పతంజలి గోల్డ్, ప్లాటినం అనే రెండు రకాల కార్డులను అందిస్తోంది. పతంజలి స్టోర్లలో షాపింగ్ చేసేవారికి ఈ రెండు కార్డులు ప్రతి నెలా 10శాతం క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. గోల్డ్ కార్డుపై మొదటి లావాదేవీపై స్వాగత రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. అదనంగా విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, హోటల్ బసలు, సినిమా టిక్కెట్లపై డిస్కౌంట్లు వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ఆయుర్వేదం నుండి బ్యాంకింగ్ వరకు పతంజలి తన కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తుంది. ఈ విషయంలో కంపెనీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి రివార్డులు, క్యాష్ బ్యాక్ అందిస్తాయి. పతంజలి క్రెడిట్ కార్డుల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాంఆయుర్వేదం నుండి బ్యాంకింగ్ వరకు పతంజలి తన కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తుంది. ఈ విషయంలో కంపెనీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి రివార్డులు, క్యాష్ బ్యాక్ అందిస్తాయి. పతంజలి క్రెడిట్ కార్డుల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం ప్లాటినం కార్డుకు వార్షిక రుసుము ఉన్నప్పటికీ ఒక నిర్దిష్ట వార్షిక ఖర్చు పరిమితిని చేరుకుంటే ఈ ఛార్జీని రద్దు చేస్తారు. భాగస్వామ్యంతో రూపే సెలక్ట్, రూపే ప్లాటినమ్ కార్డులు అందుబాటులోకి వచ్చాయి. ఇవి పతంజలి స్టోర్లతో పాటు ఇతర వ్యాపార ప్రాంతాలలో కూడా రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఈ కార్డులతో మొదటి లావాదేవీపై 300 కి పైగా రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. పతంజలి స్టోర్లలో రూ.2,500 కంటే ఎక్కువ కొనుగోళ్లపై కస్టమర్లు 2శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. ఈ కార్డులు సమగ్ర బీమా కవరేజ్, 300 కి పైగా బిజినెస్ ఆఫర్ల నుండి ప్రయోజనాలను కూడా అందిస్తాయి.స్వదేశీ సమృద్ధి కార్డుదారులకు బోనస్:పతంజలి స్వదేశీ సమృద్ధి కార్డును ఉపయోగిస్తున్న కస్టమర్ల కోసం ప్రత్యేక ప్రయోజనం ఉంది. %ూ%పతంజలి క్రెడిట్ కార్డుతో చేసే రీఛార్జ్‌లు లేదా లావాదేవీలపై వీరికి అదనంగా 5-7శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. సాధారణ పతంజలి కస్టమర్‌లు ప్రతి కొనుగోలుపై మరింత ఎక్కువ ప్రయోజనాలు పొందేలా ఈ ఫీచర్ రూపొందించబడింది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో..

## 'అఖండ-2' బ్లాస్టింగ్ రోర్ వీడియో విడుదల

సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో... ఏ సౌండ్‌కు నవ్వుతానో... ఏ సౌండ్‌కు నరుకుతానో నాకే తెలియదు.. కొడకా.. ఊహకు కూడా అందదు.. అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పిన మాస్ అండ్ పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అఖండ-2 తాండవం బ్లాస్టింగ్ రోర్ వీడియో నందమూరి అభిమానులను విశేషంగా అలరిస్తోంది. శుక్రవారం బ్లాస్టింగ్ రోర్ పేరిట అఖండ-2 మేకర్స్ ఓ వీడియోను విడుదల చేశారు. 56 సెకన్ల పాటు కొనసాగిన ఈ బ్లాస్టింగ్ వీడియోలో బాలకృష్ణ మోస్ట్ మాసివ్ సంభాషణలు సోషల్ మీడియాలో ఇప్పటికే హల్‌చల్ చేస్తున్నాయి.డిసెంబరు 5న థియేట్రికల్ రిలీజ్ కానున్న ఈ చిత్రానికి మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను నిర్దేశకుడు. రామ్ ఆచంట, గోపి ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని నందమూరి ప్రజెంట్స్ లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇంతకు ముందు బాలకృష్ణ, బోయపాటి కలయికలో వచ్చిన విజయవంతమైన చిత్రం 'అఖండ'కు సీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన రావడంతో చిత్రంపై మరింత అంచనాలు పెరిగాయి. తమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా ముఖ్యపాత్రల్లో కనిపిస్తారు.

# శర్వా.. లుక్ మామూలుగా లేదుగా!





టాలీవుడ్ లో పెద్దగా గాసిప్స్ కు చోటివ్వని అతికొద్ది మంది హీరోలలో శర్వానంద్ ఒకరు. ఏదైనా సినిమా వస్తే తప్ప బయట కనిపించడు. నటుడిగా విభిన్నమైన కథలు, పాత్రలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. కానీ, ఈసారి సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ మాత్రం అందరినీ ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. లేటెస్ట్ ఫోటోషూట్‌కు సంబంధించిన కొన్ని స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తున్నాయి. ఎప్పుడూ చాలా డీసెంట్‌గా, క్లాసీగా కనిపించే శర్వానంద్, ఈసారి పూర్తిగా రూట్ మార్చాడు. ఆయన షేర్ చేసిన ఫోటోలు బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో ఉన్నాయి. అన్నింటిలోనూ ఆయన షర్ట్‌లెస్ లుక్‌లో కనిపించడం విశేషం. ఫిట్‌గా మారిన బాడీ, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శర్వా చాలా స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తున్నాడు. ఈ మేకోవర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.ఈ ఫోటోలు కేవలం ఒక సాధారణ ఫోటోషూట్ లా అనిపించడం లేదు. దీని వెనుక ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుందనిపిస్తోంది. ముఖ్యంగా, ఆయన రీసెంట్‌గా అనౌన్స్ చేసిన 'బైకర్' సినిమా కోసం ఈ రేంజ్‌లో ట్రాన్స్‌ఫార్మ్ అయ్యాడా అనే చర్చ మొదలైంది. ఆ సినిమాలో డర్ట్ బైక్ రేసర్‌గా కనిపించనున్నాడు కాబట్టి, దానికి తగ్గట్టుగా ఫిజిక్‌ను రెడీ చేసుకుని ఉంటాడని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. ఈ డెడికేషన్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతే కాకుండా రీసెంట్ గా శర్వా OMI% పేరుతో ఒక బ్రాండ్ ను స్టార్ట్ చేశారు. ఇక దాని లోగో కూడా ఫొటో షూట్ లో హైలెట్ అయ్యింది. ఈ పోస్ట్ పెట్టిన క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెటిజన్లు, ఫ్యాన్స్ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు.


# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆడియోతోనే అదరగొట్టారు...

## 'స్పిరిట్' గ్లింప్స్ వచ్చేసింది!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం రాత్రి చిత్ర బృందం 'ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్' పేరుతో ఒక ప్రత్యేకమైన గ్లింప్స్‌ను విడుదల చేసింది. విజువల్స్ లేకుండా కేవలం ఆడియోతోనే సినిమాపై అంచనాలను ఆకాశాన్నంటిచింది ఈ గ్లింప్స్.1 నిమిషం 31 సెకన్ల నిడివి ఉన్న ఈ సౌండ్ గ్లింప్స్‌లో, ఒక ఐపీఎస్ అధికారి అయిన ప్రభాస్‌ను అరెస్ట్ చేస్తున్న సన్నివేశాన్ని కేవలం సంభాషణలు, శబ్దాల ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు. "వీడి గురించి విన్నాను%ొ% యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు%ొ% చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!" అంటూ ప్రకాశ్ రాజ్ చెప్పే వాయిస్ ఓవర్, సందీప్ వంగా మార్క్ రైటింగ్‌ను గుర్తుచేసింది.ఇక ఈ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది చివర్లో ప్రభాస్ చెప్పిన డైలాగ్. "మిస్టర్ సూపరింటెండెంట్%ొ% నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది%ొ%" అంటూ ఆయన చెప్పిన ఒక్క డైలాగ్‌తోనే ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంత తీవ్రంగా, మొరటుగా ఉండబోతుందో స్పష్టమైంది. ఈ డైలాగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. "సాధారణంగా సినిమా షూటింగ్ పూర్తయ్యాక నేపథ్య సంగీతం అందిస్తారు. కానీ 'స్పిరిట్' కోసం మేం షూటింగ్‌కు ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగానే షాట్లను చిత్రీకరించబోతున్నాం" అని తెలిపారు. భారతీయ సినీ చరిత్రలో ఇదొక అరుదైన ప్రయోగమని సినీ వర్గాలు అంటున్నాయి.టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాలో వివేక్ ఒబెరాయ్, త్రిప్తి దిమ్రీ, ప్రకాశ్ రాజ్, కాంచన కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇక, ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ' సినిమాలతో బిజీగా ఉన్నారు. వీటితోపాటు త్వరలోనే 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ చిత్రాన్ని 2026లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డితో నటుడు నారా రోహిత్ భేటీ



ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డితో ప్రముఖ నటుడు, ఎపి సిఎం చంద్రబాబునాయుడి సోదరుడి కుమారుడు నారా రోహిత్ సమావేశం అయ్యారు. ఈనెల 30న జరిగే తన వివాహానికి రావాలని నారా రోహిత్ సిఎం రేవంత్‌ను ఆహ్వానించారు. కాగా, నటి శిరీషను నారా రోహిత్ ఈనెల 30న పెళ్లి చేసుకోబుతున్న సంగతి తెలిసిందే. నేటి నుంచి మొదలయ్యే హల్దీ వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 26వ తేదీన పెళ్లికొడుకు వేడుక, 28వ తేదీన మొహంది వేడుక జరగనుండగా 30వ తేదీన రాత్రి 10.35 గంటలకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు సమక్షంలో వారి వివాహం జరగనుంది. వివాహానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, ఈ వేడుకలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడుతో సహా, పలువురు మంత్రులు, అన్ని పార్టీల ముఖ్య నేతలు, పలువురు సినీ ప్రముఖులు హాజరు కానున్నారు.

# జీవితంలో ముందుకెళ్లాలంటే అది కూడా ముఖ్యమే!



చాలా మంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలో ఉండే మానసిక ఒత్తిళ్ల గురించి అప్పుడప్పుడు పలు ఇంటర్వ్యూలలో బయటపెడుతూ ఉంటారు. అలా తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా రాణిస్తున్న సారా అలీ ఖాన్ కూడా మానసిక శ్రేయస్సు గురించి తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో ఉండే ఒత్తిళ్ళ మధ్య మనసుని జాగ్రత్తగా చూసుకోవడం,శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం అని నేను గ్రహించారు.. ఇప్పటి జనరేషన్ వారి మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడం చాలా సంతోషకరం. కానీ వాళ్లు ట్రీట్మెంట్ తీసుకోవడానికి మాత్రం సంకోచిస్తున్నారు.. ఈ అంతరాన్ని తగ్గించడం కోసం మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లుగానే మానసిక శ్రేయస్సు గురించి కూడా మాట్లాడుకోవాలి.మానసిక శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఉదాహరణకు విద్య ద్వారా అవగాహన కలిగించే నాయకత్వాన్ని వహించడం చాలా ముఖ్యం. ప్రజా ప్రతినిధులు,కార్యాలయాలు, కుటుంబాలు ఇలాంటి మానసిక చికిత్స గురించి బహిరంగంగా మాట్లాడినప్పుడు వారిలో ఉన్న భయం తొలగించడానికి సహాయపడుతుంది. అయితే సహాయం కోరడం అనేది బలానికి సంకేతమే కానీ బలహీనత కాదు అని తెలుసుకోవాలి. మనం దానిని ఎంతగా బలపరుస్తామో మానసిక ఆరోగ్యానికి అంత దగ్గర అవుతాం.. ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్ బీయింగ్ సర్వే ప్రకారం..55 శాతం మంది ఇండియన్స్ ఇప్పటికీ ట్రీట్మెంట్ అనేది కేవలం బలహీనుల కోసమే అని అనుకుంటున్నారు. ఇక నేను నా వేగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాను.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక




చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాళీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ.ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613